పత్రికాప్రకటన కాకినాడ జనవరి 13, 2020.

ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలు వలన మరణించిన వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసారు. సోమవారం నాడు కాకినాడ కలక్టర్ కార్యాలయంలో జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సంబంధిత అభ్యర్థులకు వివిధ కార్యాలయాల్లో నియమిస్తూ కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసారు. ఈ సందర్భంగా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థులు విధి నిర్వహణలో ఎటువంటి అలసత్యం, అవకతవకులకు తావు లేకుండ ఖచ్చితంగా విధులు నిర్వహించాలన్నారు. కాకినాడ ఆంధ్రపోలిటెక్నిక్ లో ఎమ్.వి.ఆర్ కుమార్ సీనియర్ ఇన్స్ట్రక్టర్ గా పని చేస్తూ మరణించగా ఆయన కుమారుడు ఎమ్.చరత్ చంద్రకు మత్స్య శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామక ఉత్తర్వులు అందజేసారు. కరణం.విజయ్ కుమారి ఎఎస్.ఐ గా పనిచేస్తూ మరణించగా ఆమె కుమారుడు ఎన్.దినేష్ పట్టాయక్ రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామక ఉత్తర్వులు అందజేసారు. ఎ.జోజిమేరి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నైట్ వాచ్‌మేన్ గా పనిచేస్తూ మరణించగా ఆమె కుమారుడు ఎ.రాముడుకు రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామక ఉత్తర్వులు అందజేసారు. పి.పరిమళాకుమారి రాజమహేంద్రవరంలో డిసిహెచ్ఎస్ స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ మరణించగా ఆమె కుమారుడు ప్రశాంత్ కుమార్‌కు వైద్య ఆరోగ్య శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామక ఉత్తర్వులు అందజేసారు. అదే విధంగా సిహెచ్.చిట్టిబాబు కానిస్టేబుల్ గా పనిచేస్తూ మరణించగా అతని భార్య సి.హెచ్. వెంకట లక్ష్మికు పశుసంవర్ధక శాఖలో ఆఫీసు సబార్డినేటుగా జిల్లా కలక్టర్ నియామక ఉత్తర్వులు అందజేసారు.

( సమాచార శాఖలో జారీ)